## ముగిసిన దసరా సెలవులు

- నేటి నుంచి విద్యాసంస్థలు ప్రారంభం

వనపర్తి టౌన్, అక్టోబర్ 25 : బతుకమ్మ, దేవీశరన్నవరాత్రి, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13వ తేదీ నుంచి 25 వరకు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు 19వ తేదీ నుంచి 25 వరకు సెలవులు ప్రకటించింది. బుధవారంతో దసరా సెలవులు ముగియడంతో గురువారం విద్యాసంస్థలు తిరిగి పునర్‌ప్రారంభం కానున్నాయి. జిల్లావ్యాప్తంగా 749 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలు 361, యూపీఎస్ పాఠశాలలు 58, ఉన్నత పాఠశాలలు 137 పాఠశాలలు ఉండగా మొత్తం 555 ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం బడిగంట మోగనున్నది. సెలవులు ముగియడంతో విద్యార్థులు బడిబాట పట్టనున్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 25 : జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతిప్రతినిధులు, నాయకులు గ్రామాల్లోని కార్యకర్తలు, ప్రజలు సీఎం సభకు భారీగా తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

## సభను విజయవంతం చేయాలి

పెద్దమందడి, అక్టోబర్ 25 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయంతం చేయాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య బుధవారం ప్రకటనలో కోరారు. సీఎం కేసీఆర్ సభ మధ్యాహ్నం రెండుగంటలకు ప్రారంభమవుతుందని మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలను భారీగా తరలించేలా చూడాలని మండల నాయకులు, కార్యకర్తలకు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ప్రజలు సభకు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా బొడ్రాయి మహోత్సవం



ఖిల్లాలో బొడ్రాయి మహోత్సవంలో భాగంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 25 : మండలకేంద్రంలో బొడ్రాయి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు, హోమం తదితర పూజా కార్యక్రమాలను బుధవారం నిర్వహించినట్లు సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. ఉదయం చండీహోమం, రాజస్యామల హోమం పూర్ణాహుతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బొడ్రాయి మహోత్సవంలో మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టర్ల దౌర్జన్యానికి నిరసనగా ధర్నా

వనపర్తి,అక్టోబర్ 25 : వనపర్తి సర్కిల్ విద్యుత్ ఉద్యోగులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న విద్యుత్ కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని బుధవారం సర్కిల్ ఆఫీస్ ఎదుట జాయింట్ యాక్షన్ కమిటీ వనపర్తి సర్కిల్ విద్యుత్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టర్ చేస్తున్న అక్రమాలకు అధికారులు సహకరించడం లేదని, వారిని మానసికం వేధింపులకు గురి చేస్తుడం సరియైనది కాదన్నారు. ఉన్నతాధికారులు వెంటనే అతడిని ఎంక్వైయిరి చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సురభి, భాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, వరదరాజు, బాలాప్రతాప్, కేబీ శ్రీనివాసులు, వెంకటస్వామి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెరువులో పడి బాలుడు మృతి

వనపర్తి టౌన్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలోని మర్రికుంట చెరువులో పడి బాలుడు మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహా కాలనీలో నివాసముంటున్న రుషికేష్ తల్లిదండ్రులు ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నారు. దసరా సెలవులు కావడంతో తమ ఇంటి సమీపంలోని చెరువు వద్దకు రుషికేష్ తన చెల్లెలు, కొంత మంది చిన్నారులతో కలిసి ఈతకు వెళ్లారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో తనచెల్లి బురద గుంటలో ఇరుక్కు పోవడంతో చెల్లిని కాపాడే ప్రయత్నంలో తాను బురద గుంటలో ఇరుక్కుపోయాడు. స్థానికులు గమనించి చెల్లిని కాపాడి బురద గుంటలో ఇరుక్కుపోయిన రుషికేష్‌ను హుటాహుటిన దవాఖానకు తరలించినప్పటికీ అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు కాలనీవాసులు తెలిపారు. బాలుని తల్లిదండ్రులు వీపనగండ్ల మండలం తూంకుంట తండాకు చెందిన వారు. గురువారం పాఠశాలలు తెరుచుకోనుండడంతో కుమారుని గురుకుల పాఠశాలకు పంపేందుకు తల్లి ఇంట్లో బట్టలు తీసిపెట్టింది . తెల్లారితే గురుకుల హాస్టల్‌కు వెళ్లాల్సిన కుమారుడు చెరువు గుంటలో ఇరుక్కుపోయి చనిపోవడంతో వారి రోధనలు మిన్నంటాయి. ఈ విషయంపై పోలీసులను వివరాలు అడగగా తమకేలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ నిబంధనలు కఠినం

- 13 శాఖల్లో వినియోగం

వనపర్తి టౌన్, అక్టోబర్ 25: ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ శాఖల సిబ్బంది తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. కొన్ని సమయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు సైతం అభ్యర్థి గెలుపోటములపై ప్రభావం చూపుతాయి. మరి స్థానిక ఎన్నికల్లో వీటి ప్రభావం మెండుగా ఉంటుంది. అయితే ఎన్నికల సమయంలో తమ వద్దే ఉంచుకున్న పోస్టల్ బ్యాలెట్‌ను రాజకీయ పార్టీలతో ఉద్యోగులు బేరసారాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్కసారి రాజకీయ పార్టీలే పోస్టల్ బ్యాలెట్‌ను తమ చేతుల్లోకి తీసుకొని ఓటు వేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ దుర్వినియోగం అవుతున్నాయని గ్రహించిన ఎన్నికల సంఘం తాజాగా నిబంధనల్లో పలు మార్పులు చేసింది. మారిన నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను తమ వద్దనే ఉంచుకోకుండా తమకు కేటాయించిన కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుందని పోలింగ్ విధులు నిర్వహించే చోటే ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేయనున్నది. ఆ కేంద్రంలో ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్



ఓటును వినియోగించుకునే అవకాశం ఉంది. ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు ఫారం-12, ఫారం-12ఏను శిక్షణ సమయంలోనే అందించనున్నారు.

### మరో 13శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగం

పోస్టల్ బ్యాలెట్ దుర్వినియోగం కాకుండా పూర్తిగా పారదర్శకంగా ఉండేలా కేంద్ర ఎన్నికల సంఘం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే 13 శాఖల ఉద్యోగులకు ఈ సదుపాయం కల్పించింది. అం దులో అత్యవసర సేవలు ఉండేవారికి రైల్వే, ఎయిర్‌ఫోర్ట్ అథారిటీ, ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, పౌరసరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, ఎన్నికల సంఘం గుర్తించిన మీడియా ప్రతిని ధులకు , అన్నిమాపక శాఖలు ఈ జాబితాలో ఉన్నాయి.

### వనపర్తి జిల్లాలో ఇలా

జిల్లాలో 2,65,600 ఓట్లు ఉండగా ప్రస్తుతం సుమా రు 2వేల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. బ్యా లెట్ ఓట్లను ఈ ఎన్నికల్లో నూతనంగా పోలింగ్ కేంద్రాల వద్దే వినియోగించుకోనున్నారు.

### ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం మంచిదే..



ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఎన్నికల సంఘం ఈసారి ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం మంచిదే. గతంలో బ్యాలెట్ పేపర్ ఉద్యోగికి ఇవ్వడంతో రాజకీయ నాయకులు సేకరించేవారు. స్వేచ్ఛగా ఓటు వేయాలనుకున్న వేయలేక పోయేవారు. పోస్టల్ బ్యాలెట్ తో ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

-రవిప్రసాద్‌గౌడ్, యూటీఎఫ్ అధ్యక్షుడు, వనపర్తి జిల్లా

### పోస్టల్ బ్యాలెట్ నిబంధనల్లో మార్పు సరైందే..



పోస్టల్ బ్యాలెట్ దుర్వినియోగం కాకుండా నిబంధ నలో ఎన్నికల సంఘం మార్పులు చేయడం మంచి పరిణామమే. మారిన నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను తమకు కేటాయించిన కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుంది. పోలింగ్ విదులు నిర్వర్తించే చోటే ఓటు హక్కును విని యోగించుకోవడం సరైందే. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు శిక్షణ సమయంలోనే ఫారం-12, ఫారం -12ఏను అందజేస్తారు. ఈసీ నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం.

-వరప్రసాద్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘం నాయకుడు



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షితామూర్తి

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

వనపర్తి టౌన్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభ బందోబస్త్ ఏర్పాట్లను బుధవారం రాత్రి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఎస్పీ రక్షితా మూర్తి పరిశీలించారు. సభ స్థల ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయం పాటించాలని ఆమె సూచించారు. పరిశీలనలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై యుగంధర్‌రెడ్డి ఉన్నారు.

## భార్యను కొట్టి చంపిన భర్త

గోపాల్‌పేట,అక్టోబర్ 25 : మద్యం మత్తులో భార్యను భర్త కొట్టి చంపిన ఘటన రేవల్లి మండలంలోని తల్పనూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన వడ్డెమాన్ ఎర్ర బాలయ్య కుమారుడు రాములు బుధవారం భార్య నాగమణితో ఇంట్లో గొడవపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న రాములు భార్యను కర్రతో కొట్టి చంపివేశాడు. అనంతరం ఇంట్లోనే తలుపు వేసుకొని కూర్చిండిపోయాడు. సాయంత్రం కూతురు స్వప్న హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చి తలుపులు తెరవమని కొట్టగా కాసేపటికి తలుపు తీశాడు. అప్పటికే తల్లి మృతి చెందడంతో స్వప్న చుట్టుప్రక్కల వాళ్లకు సమాచారం అందించగా, వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రాములును అదుపులోకి తీసుకొని మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. రేవల్లి ఎస్సై శివకుమార్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. నాగమణికి కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**

NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**

NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794